అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

నవోదయ గోల్ మాల్ !

- ఇతర పోస్టులకు రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూళ్లు..?
- నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ అక్రమాలు
- అభ్యర్థుల నుంచి వెల్లువెత్తుతున్న ఆరోపణలు
- గతంలోనూ 12 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి ఏకంగా 32 పోస్టులను భర్తీచేసిన వైనం
- తాజాగా 180 పోస్టుల భర్తీపై అనేక అనుమానాలు
- తీవ్ర ఆందోళనలో మెరిట్ అభ్యర్థులు

అటెండర్ పోస్టుకు రూ. 3 లక్షలు !

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : త్వరలో ప్రారంభం కానున్న వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామక ప్రక్రియలో గోల్‌మాల్ జరుగుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం 29 విభాగాల్లో 180 పోస్టులను తాత్కాలిక పద్ధతిపై భర్తీ చేసేందుకుగాను ఈనెల 1 నుంచి 4వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అయితే.. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ బాధ్యతను చేపట్టిన నవోదయ ఏజెన్సీపై అనేక అవినీతి ఆరోపణలొస్తున్నాయి. నియామకాల్లో సదరు ఏజెన్సీ నిర్వాహకులు పెద్దఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారని, నిరుద్యోగుల నుంచి రూ.లక్షలు దండుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. దరఖాస్తులు స్వీకరించి ఇష్టారాజ్యంగా ఉద్యోగాలు అమ్ముకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అటెండర్ పోస్టుకు రూ.3 లక్షలు, ఇతర పోస్టులకు రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. వైద్యశాఖ పరిధిలో స్వీకరించా ల్సిన దరఖాస్తులను ఏకంగా సదరు నవోదయ ఏజెన్సీ కార్యాలయంలోనే స్వీకరించడంతోపాటు దరఖాస్తులను స్వీకరించిన తర్వాత కనీసం రశీదును కూడా ఇవ్వకపోవడంతో ఆరోపణలకు బలం చేకూరుతోంది. ఈ ఏజెన్సీ నిర్వాకంతో అర్హులైన అభ్యర్థులు తీవ్ర ఆందో ళనకు గురవుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు పాతరే సిన ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వరుస వివాదాలు

నవోదయ ఏజెన్సీ వివాదాలకు కేరాఫ్‌గా నిలుస్తోంది. ఔట్ సోర్సింగ్ నియామకాలను పారదర్శకంగా చేపట్టడంలో విఫలమవుతోందని, ఉద్యోగాల భర్తీలో అంతులేని అక్రమాలకు పాల్పడుతోందని మొదటి నుంచి ఆరోపణలున్నాయి. నవోదయ ఏజెన్సీ ఆధ్వర్యంలో గత మే నెలలో నర్సంపేట మెడికల్ కళాశా లలో జరిగిన ఔట్ సోర్సింగ్ నియామకాల్లోనూ లక్షల రూపాయలు చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. వివిధ విభాగాలకు సంబంధించి 12 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులు ఏకంగా 32 పోస్టులను భర్తీ చేయడం అప్పట్లో వివాదాస్పదమైంది. గత ప్రిన్సిపాల్‌పై కూడా ఆరోప ణలు వచ్చాయి. అభ్యర్థులు ఆందోళనకు దిగడంతో నిబంధల మేరకే నవోదయ ఏజెన్సీ నియామకాలు చేపట్టిందని అధికారులు వివరణ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

180 పోస్టుల భర్తీ ప్రక్రియపై నీలినీడలు

ఈ క్రమంలోనే నవోదయ ఏజెన్సీ తాజాగా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో మెడికల్ కళాశాలలోని 29 విభాగా లకు సంబంధించి 180 పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టగా నీలినీడలు కమ్ముకున్నాయి. నవోదయ ఏజెన్సీ తీరుతో మెరిట్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇదిలా ఉంటే.. నర్సంపేట ఏరియా దవాఖానలో ప్రస్తుతం 36 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, వారిని అలాగే కొనసాగించాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మా ధవరెడ్డి ఇప్పటికే కలెక్టర్‌కు సూచించినట్లు తెలిసింది. దీంతో 144 మందినే ఔట్ సోర్సింగ్ పద్ధతిన తీసుకునే అవకాశం ఉంటుంది. కానీ, నవోదయ ఏజెన్సీ మాత్రం 180 ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరించడం గమనార్హం. ఈనేపథ్యంలోనే నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో అసలేం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో వరంగల్ కలెక్టర్ సత్య శారదాదేవి నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల భర్తీపై దృష్టి సారించినట్లు సమాచారం.

కాటారంలో గంజాయిపై యుద్ధం

గంజాయిపై కాటారం పోలీసుల ఉక్కుపాదం

వరుస ఘటనలతో గంజాయి స్మగ్లర్ల బెంబేలు

కాటారం పోలీస్ శాఖపై ప్రశంసలు

అక్షర దర్బార్,కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో అత్యంత ప్రమాదకర మత్తు పదార్థం గంజాయి అమ్మకాలు,వాడకాలు జోరుగా సాగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గంజాయి మత్తుకు యువకులు బానిసలుగా మారి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకో వడమే కాకుండా నేరాల బారిన పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అప్రమత్తమైన కాటారం పోలీసులు గంజాయి మహమ్మారిపై యుద్ధం ప్రకటించారు.

వరుస దాడులతో బెంబేలెత్తిస్తున్న పోలీసులు

కాటారం మండలంలో పోలీస్శాఖ గంజాయి స్మగ్లర్లపై వరుస దాడులు నిర్వహిస్తూ బెంబేలెత్తిస్తున్నారు. ఉన్నతాధికారుల సూచనలతో కాటారం ఎస్సై మ్యాక అభినవ్ ప్రతీ చిన్న క్లూని ఆసరాగ తీసుకుని తనదైన శైలిలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలోనే గత రెండు రోజుల వ్యవధిలో గంజాయి విక్రయ,కొనుగోలు చేస్తున్న 11 మంది వ్యక్తులను పట్టుకుని కటకటాల్లోకి పంపించారు. వారి వద్ద నుండి సుమారు 3కిలోల200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసు కున్నారు. గంజాయిపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా ప్రశంసలు వినిపిస్తున్నాయి.

కాటారంలో గల్లి.. గల్లీకి గస్తీ

కాటారం మండలకేంద్రంలో గల్లి..గల్లీకి పోలీసులు గస్తీ కాస్తున్నారు. ఎక్కడైనా గల్లీల్లో ఆకతాయిలు స్మోక్ , డ్రింక్ చేస్తూ కనిపిస్తే వారిని స్టేషన్ కు తరలిస్తున్నారు. కాటారం మండలంలో ఇలాంటి చర్యలు తీసుకోవడం శుభపరిణామ మని ప్రజలు అభినందిస్తున్నారు.

గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం...

కాటారం డీఎస్పీ గద్దం రామ్మోహన్ రెడ్డి

కాటారం సబ్ డివిజన్ పరిధిలో గంజాయి మహమ్మారిపై ఉక్కుపాదం మోపుతున్నాం. గంజాయి విక్రయిం చిన,సేవించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గంజాయి స్మగ్లింగ్ చేస్తూ దొరికినా ..సేవిస్తూ దొరికిన.. అదుపులోకి తీసుకున్న వెంటనే జైలుకు పంపిస్తాం.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఎంజీఎం ఘటన

పసికందును కుక్కలు పీక్కుతినడం బాధాకరం

తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

వరంగల్, అక్షరదర్బార్ : వరంగల్ ఎంజీఎం దవాఖానలో మూడు రోజుల పసికందును కుక్కలు పీక్కుతినడం బాధాకరమని, ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఈమేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ప్రధాన గేట్ ముందు శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ... ఎంజీఎంలో జరిగిన ఘటన బాధాకరం అని, దవాఖానలో మౌలిక సదు పాయాలపై శ్రద్ధ పెట్టకపోవడం వల్లనే ఇలాంటి ఘటన జరిగిందన్నారు. ఘటన దవాఖానలోనే జరిగినప్పటికీ తమ పరిధిలో జరుగలేదని దాటవే స్తున్న సూపరింటెండెంట్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలన్నారు. ఎంజీఎంలో నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను వెంటనే మరమ్మత్తు చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మాసూద్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ కళాక్షేత్రం పనులను పరిశీలించిన కుడా వీసీ

20లోగా పూర్తి చేయాలని ఆదేశాలు

అక్షర దర్బార్, హనుమకొండ: హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) వైస్ ఛైర్మన్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె కాళోజీ కళాక్షేత్ర నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధ వంతంగా నిర్వహించటానికి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ కళా క్షేత్రం నిర్మాణం పూర్తయిందని, ఫినిషింగ్ పనులు త్వరితగతిన చేపట్టి 20లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావ్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్..

అక్షర దర్బార్, పరకాల: పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంగిరెణిగూడెం నుండి పెద్దకోడేపాకకు గుడుంబా రవాణా చేస్తున్న గుగులోత్ రాజ్ ను పట్టుకొని అతడి వద్దనుండి బైక్, 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై సులోచన, కానిస్టేబుల్ అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

యోగిరెడ్డికి కన్నీటి నివాళి

ప్రెస్ క్లబ్ లో ఘన నివాళి

భారీగా తరలివచ్చిన జర్నలిస్టులు

ఎంజీఎం, ప్రెస్‌క్లబ్‌లో తండ్రీకూతుళ్లకు ఘన నివాళి భారీగా తరలివచ్చిన గ్రేటర్ వరంగల్ జర్నలిస్టులు హనుమకొండ , అక్షరదర్బార్ : కూతురుతో సహా ఆత్మహత్యకు పాల్పడిన యువ జర్నలిస్టు, తొలి వెలుగు స్టాఫ్ రిపోర్టర్ యోగిరెడ్డికి గ్రేటర్ వరంగల్ పరిధిలోని జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. యోగిరెడ్డి శుక్రవారం సాయంత్రం హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్కు ఎదురుగా గల తన కార్యాలయంలో కూతురుతో సహా ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా మృతదే హాలకు శనివారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం యోగిరెడ్డి, ఆయన కూతురు ఆధ్య (10) మృతదేహాలను హను మకొండలోని ప్రెస్ క్లబ్ కు తీసుకువచ్చారు. ఈ

నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

సందర్భంగా వరంగల్ ఎంజీఎం నుండి ప్రెస్ క్లబ్ వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టు యోగిరెడ్డి అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్, జర్నలిస్టు సంఘాల నాయకులు యోగి రెడ్డి, ఆధ్య మృతదేహా లపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి అకాల మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మృతదేహాలను ప్రత్యేక వాహనం ద్వారా అంత్యక్రియల కోసం జనగామకు తరలించారు. ప్రెస్ క్లబ్ లో యోగి రెడ్డి, ఆయన కూతురు ఆధ్యకు నివాళులర్పించిన వారిలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, జర్నలిస్టు సంఘాల నాయకులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, గాడిపెల్లి మధు, బీఆర్ లెనిన్, గద్దం కేశవమూర్తి, పిన్నా శివకుమార్, పీవీ కొండల్, వల్లాల వెంకట రమణ, పెండెం వేణుమా ధవ్, తుమ్మ శ్రీధర్ రెడ్డి, మస్కపురి సుధాకర్, పెద్దీష్, రంజిత్, అరుణ్, కేకే, పొగాకుల అశోక్, గుంటి విద్యాసాగర్, వేముల సదానందం, ప్రెస్ క్లబ్, యూనియన్ ల బాధ్యులు గోకారపు శ్యామ్, బొడిగె శ్రీను, వలిశెట్టి సుధాకర్, వర్రప్రసాద్, పొడిశెట్టి విష్ణు వర్ధన్, వాజిద్, అల్లం రాజేశ్ వర్మ, సంపెట సుధాకర్, అంజి, సంజీవ్, వేణుగోపాల్, మంచాల రాజు, దిలీప్, అంతడుపుల శ్రీనివాస్, శోభన్‌తో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.